
సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం । 30 । మార్చి । 2024



సోమశిలలో 10.073 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శుక్రవారం సాయంత్రానికి 10.073 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 1,220 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.70,350
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,318
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,508
సవర (8 గ్రాములు)	రూ.52,064

గరిష్ఠం/కనిష్ఠం
37.6 /25.9


వాతావరణం

శుక్రవారం గాలిలో తేమ 73 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం పెద్దగా మార్పులు ఉండబోవని వాతావరణశాఖ తెలిపింది.



న్యూస్‌రీల్

వేడుకగా 'రంగడి' ప్రణయ కలహోత్సవం



ప్రత్యేక అలంకరణలో ఉభయ దేవేరులతో రంగనాథస్వామి

నెల్లూరు(బృందావనం): నగరంలోని రంగనాయకులపేటలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీతల్పగిరి రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10వ రోజు శుక్రవారం స్వామి వారికి శాస్త్రోక్తంగా తిరుమంజనం, పూజలు విశేషంగా నిర్వహించారు. తొలుత దేవస్థానం తూర్పురాజగోపురం సమీపంలో ఉన్న మండపం వద్ద స్వామివారి ముసుగుల సడలింపు, అనంతరం దేవస్థానం ముంగిట ఉన్న మండపంలో స్వామివారికి ప్రణయ కలహోత్సవం, పెన్నమ్మ ఒడిలో చక్రస్నానం వేడుకగా జరిగాయి. రాత్రి పుణ్యకోటి విమాన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాల్గొని పర్యవేక్షించారు.

చంద్రబాబుపై డ్రైవర్ల ఆగ్రహం

వైఎస్సార్‌సీపీ సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓ టిప్పర్ డ్రైవర్‌ను ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అవమానకరంగా మాట్లాడడంపై డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.
– సాక్షి నెట్‌వర్క్

డ్రైవర్ ఎమ్మెల్యే కాకూడదా..



డ్రైవర్లుగా ఉన్న వ్యక్తులు ఎమ్మెల్యేగా పోటీ చేయకూడదా..?. డ్రైవర్లను కించపరుస్తూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చిన్నచూపుగా మాట్లాడడం చాలా బాధాకరం. సింగనమలలో పోటీ చేస్తున్న వ్యక్తిని ధైర్యంగా ఎదుర్కొనలేకే ఇలాంటి విమర్శలు చేస్తున్నారు. ఆ మాటలను చంద్రబాబు తక్షణమే ఉపసంహరించుకోవాలి. డ్రైవర్లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.
– రమేష్, క్యాబ్ డ్రైవర్, అనుమసముద్రంపేట

హేళన చేయడం బాధాకరం



త్వరలో జరగబోయే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా టిప్పర్ డ్రైవర్‌ని నిలబెట్టారు. దీనిని జీర్ణించుకోలేని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు టిప్పర్, ఆటో, లారీ నడిపిన వాళ్లకి ఎమ్మెల్యే టికెట్ అవసరమా అని హేళన చేయడం చాలా బాధాకరం. వైఎస్సార్‌సీపీ సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎంఏ ఎకనామిక్స్ చదివారు. చంద్రబాబు ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.
– జి.శ్రీకాంత్, క్యాబ్ డ్రైవర్, కోవూరు


జిల్లా ప్రజలకు శాపంలా టీడీపీ నేతల పాపాలు



దామవరం విమానాశ్రయానికి టీడీపీ చెద

- వారి దోపిడీ వల్లే అడుగు ముందుకు పడని దుస్థితి
- నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూముల్ని కాజేసిన వైనం
- పచ్చనేతల భూ దారుణాలను చూసి ఫైల్‌ను పక్కన పెట్టేసిన అప్పటి కలెక్టర్
- వైఎస్సార్‌సీపీ హయాంలో సాంకేతిక అనుమతులు
- ఎన్నికల వేళ మరోసారి టీడీపీ నేతల ప్రేలాపనలు

దగదర్తి మండలంలో విమానాశ్రయం ఏర్పాటుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అడుగు ముందుకు పడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఏర్పాటయిన టీడీపీ ప్రభుత్వంలో విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వ్యవహారం టీడీపీ నాయకులకు కాసుల పంట పండించింది. టీడీపీ నేతలు రెవెన్యూ రికార్డులను మార్చేసి రూ.కోట్లు దోచేశారు. దీంతో అప్పటి కలెక్టర్ భూసేకరణ ఫైల్‌నే పక్కన పడేసిన పరిస్థితి. మళ్లీ ఎన్నికల వేళ టీడీపీ నాయకులు విమానాశ్రయ రాగం అందుకోవడంపై జిల్లా వాసులు మండిపడుతున్నారు.



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: దామవరంలో విమానాశ్రయ నిర్మాణానికి టీడీపీ నాయకుల దోపిడీనే శాపంగా మారింది. ఆ శాపం నుంచి విమానాశ్రయ నిర్మాణానికి విముక్తి కలిగించేందుకు చేసిన ప్రయత్నాలు కొలిక్కి రాగానే ఆ భూములపై టీడీపీ నాయకులు రాబందుల్లా వాలిపోయారు. అధికారులను బెదిరించి భూములు యజమానుల పేర్లు రికార్డుల్లో మార్చేశారు. దీంతో వివాదం ఏర్పడి జిల్లా అధికారులు ఆ ఫైల్‌నే పక్కన పడేయాల్సి వచ్చింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు విమానాశ్రయం ఏర్పాటును ప్రకటించారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజలకు అందుబాటులో ఉండేలా కావలి నియోజకవర్గంలోని దామవరం వద్ద విమానాశ్రయ నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మొత్తం 2300 ఎకరాల్లో నిర్మించేలా డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అకాల మరణం చెందడంతో అనంతరం వచ్చిన ముఖ్యమంత్రులు విమానాశ్రయంపై దృష్టి పెట్టలేదు. టీడీపీ అధికారంలో ఉండగా విమానాశ్రయ అంశం మరోమారు తెరపైకి తెచ్చి టీడీపీ నేతలు అక్కడి భూములపై రాబందుల్లా వాలిపోయారు. దామవరంలోని ప్రభుత్వ భూములకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, రిజిస్ట్రేషన్లు చేయించారు. ఈ క్రమంలో 2016లో అప్పటి కలెక్టర్ దామవరంలో విమానాశ్రయ నిర్మాణానికి భూసేకరణ సాధ్యం కాదని, అన్నీ వివాదాస్పద భూములే అని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే కదలిక

2019 జూన్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక విమానాశ్రయ నిర్మాణానికి భూసేకరణపై దృష్టి పెట్టి వివాదాలు పరిష్కరిస్తూ 1310 ఎకరాలు సేకరించింది. అలాగే కేంద్ర విమానాశ్రయ శాఖకు చెందిన 'ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా' దామవరంలో విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గతంలో ముంబైకి చెందిన విమానాశ్రయ నిర్మాణ సంస్థ ప్రతినిధులను సంప్రదించి వారిని దామవరం తీసుకొచ్చి భూములు, విమానాశ్రయ లాభదాయక నిర్వహణ అంశాలను తెలియజేశారు. ఇది ప్రైవేట్, ప్రభుత్వం భాగస్వామ్యంతో నిర్మించి, నిర్వహించే విమానాశ్రయం కావడంతో ఈ రంగంలో అనుభవం ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షింపజేసే పనిలో ప్రభుత్వం ఉంది.

విమానాశ్రయం ఏర్పాటు ప్రయత్నాలు జరుగుతున్నాయి



దామవరంలో విమానాశ్రయ వ్యవహారంలో టీడీపీ నాయకులు చేసిన దారుణాల వల్ల సమస్య జటిలంగా మారింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే భూసేకరణ చిక్కుముళ్లను ఎలా హ్యాండిల్ చేయాలో తెలియక అధికారులు దామవరంలో విమానాశ్రయం నిర్మించడానికి సాధ్యపడదన్నారు. ఎన్నికలకు ముందు అదే చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇవన్నీ టీడీపీ ప్రజలను వంచించే పనులకు పరాకాష్ట. కానీ దామవరం విమానాశ్రయ నిర్మాణానికి సంక్లిష్టతగా మారిన భూసేకరణ సమస్యను సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధిగమించింది. కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా మంజూరు చేయించగలిగింది. అయితే నిర్మాణానికి పెట్టుబడులు పెట్టే వారి కోసం ప్రయత్నాలు చేస్తున్నాం.
– ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే, కావలి

చంద్రబాబు ప్రభుత్వంలో మళ్లీ డ్రామా

1,352 ఎకరాల్లో రూ.398.56 కోట్లతో దామవరంలో విమానాశ్రయం నిర్మించడానికి సెప్టెంబర్ 2017న నిర్మాణ సంస్థకు చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు 21 జూన్ 2018లో నిర్మాణ సంస్థతో ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకొంది. ఆ అగ్రిమెంట్‌లో నిర్మాణ సంస్థ తన ఆర్థిక వనరులను కనపరచాల్సి ఉంది. అయితే 2018 డిసెంబర్ నాటికి కూడా నిర్మాణ సంస్థ ఆర్థిక వనరులు చూపలేక విఫలమైంది. ఈ విషయం తెలిసి కూడా అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపించడంతో ప్రజలను మభ్యపెట్టేందుకు విమానాశ్రయ నిర్మాణానికి 2019 జనవరి 11న శంకుస్థాపన చేశారు. ఏడాది పాటు నిర్మాణ సంస్థ నుంచి ఎటువంటి ప్రతిపాదనలు రాకపోవడంతో 15 జూలై 2019 లో నిర్మాణ సంస్థతో ప్రభుత్వం అగ్రిమెంట్‌ను రద్దు చేసింది.

వేమిరెడ్డి ఎన్‌ఆర్‌ఐ లాంటి వ్యక్తి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పదవులు అనుభవించారని, ఒక సాధారణ మైనార్టీ వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్న అక్కసుతోనే టీడీపీలో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఎన్‌ఆర్‌ఐ లాంటి ఆయనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి కోరారు. నగరంలోని 5వ డివిజన్ పరిధిలో వైఎస్సార్‌సీపీ నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌తో కలిసి ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు ఉన్నాయని, ఎన్‌ఆర్‌ఐ లాంటి ఆయన ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉండరనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అపర కుబేరుడైన ఆయన డబ్బులు వెదజల్లి పార్లమెంటు స్థానాన్ని చేజిక్కించుకోవడానికి చూస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరు నగర అభ్యర్థి పొంగూరు నారాయణ నెల్లూరు అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. ఆయన పురపాలకశాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ.830 కోట్లు మున్సిపాలిటీపై భారం మోపి వ్యక్తిగతంగా లబ్ధి పొందారని, అభివృద్ధి విషయంలో నారాయణ చెప్పేవన్నీ అబద్ధాలేనని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చుకుని విద్యార్థుల నుంచి డబ్బులు దండుకోవడమే లక్ష్యంగా సాగుతున్న పొంగూరు నారాయణ ప్రజలకు కావాలా? అని ప్రశ్నించారు. నారాయణ విద్యాసంస్థలు హింసకు కేరాఫ్ అడ్రస్ అని, ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. నారాయణ అకృత్యాలను ఆయన కుటుంబ సభ్యులే బయటపెడుతున్నారని గుర్తుచేశారు. ఏడాదికి కోట్లాది రూపాయలు ఆర్జించే నారాయణ అందులో సగం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి పంపుతారని తెలిపారు. గతంలో అమరావతి అసైన్డ్ భూములు కొనుగోలు చేసి లక్షల కోట్ల రూపాయలు ఆర్జించిన అవినీతిపరుడు నారాయణను ప్రజాప్రతినిధిగా మీరు కోరుకుంటారా? అని ప్రజలను ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

నెల్లూరును గ్రీన్‌సిటీగా అభివృద్ధి చేస్తా

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నెల్లూరును గ్రీన్‌సిటీగా అభివృద్ధి చేస్తానని విజయసాయిరెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఓటు వేసే ముందు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని, అలాగే చంద్రబాబునాయుడు 14 ఏళ్ల పాలనను బేరీజు వేసుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతోపాటు అగ్రవర్ణాలలోని పేదల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా పాలనను ప్రజల ముంగిటే తీసుకువచ్చిందని తెలిపారు. తాను, వైఎస్సార్‌సీపీ నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్ 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. మైపాడు రహదారి, వైకుంఠపురంలో డ్రెయిన్లు, రూ.3 కోట్లతో పూర్తి చేశామని తెలిపారు. రూ.1.65 కోట్లతో శ్మశాన వాటిక ఆధునికీకరణ పనులు, వైకుంఠపురంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. రవాణా కార్మికులు ఎదుర్కొంటున్న గ్రీన్‌ట్యాక్స్ సమస్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్లు ఓబిలి రవిచంద్ర, కర్తం ప్రతాప్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్



పూడిపర్తిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి

వెంకటాచలం: ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చి రాష్ట్ర చరిత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం ఆయన మండలంలోని పూడిపర్తి, ఎగువమిట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి మద్దతుగా నిలిచి చంద్రబాబును సీఎం చేశారని తెలిపారు. అయితే మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఐదేళ్ల పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. రైతులకు, పొదుపు మహిళలకు రుణమాఫీ చేస్తానని నమ్మించి మోసం చేశారన్నారు. చంద్రబాబు మోసాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతూ 2019 ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగులేని విజయాన్ని అందించారని గుర్తుచేశారు.

పాలనలో తేడాను గమనించండి

ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. అధికారం కోసం అర్రులు చాచి 2014లో సీఎం అయిన చంద్రబాబు ప్రజలను మోసం చేస్తే, 2019లో సీఎం అయిన వైఎస్ జగన్ చెప్పిన దానికంటే మిన్నగా పరిపాలన కొనసాగించారని వివరించారు. చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాల అమల్లో జన్మభూమి కమిటీల పెత్తనంతో అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తుచేశారు. జగనన్న పాలనలో వలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను అందజేసినట్లు తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ చేయడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గత టీడీపీ పాలనలో సోమిరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక తాను నిరంతరం ప్రజల మధ్యనే తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నానని చెప్పారు. కరోనా కష్టకాలంలోనూ సోమిరెడ్డి ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదని, తాను ఎక్కడ, ఏ ఇబ్బంది ఉందని చెప్పినా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టానని గుర్తుచేశారు. ఎన్నికలు సమీపించడంతో సోమిరెడ్డిని గెలిపించాలని ఆయన కొడుకు, కోడలు తిరుగుతున్నారన్నారు. సోమిరెడ్డి ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రజలు టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలనల మధ్య తేడాను గమనించి రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, ఎంపీటీసీలు కోడూరు రఘునాథరెడ్డి, వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, పూడిపర్తి, ఎగువమిట్ట సర్పంచ్‌లు డక్కిలి శ్రావణి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు రోడ్‌షో అట్టర్ ఫ్లాప్

- జనం లేక వెలవెలబోయిన ప్రజాగళం సభ
- సభకు డుమ్మాకొట్టిన బొల్లినేని
- బాబు ప్రసంగిస్తుండగానే వెనుదిరిగిన జనం
- సభ ఫెయిల్యూర్‌పై బాబు అసహనం

వింజమూరు(ఉదయగిరి): ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం రాత్రి వింజమూరులో నిర్వహించిన రోడ్‌షో అట్టర్ ఫ్లాప్ అయింది. ఈ రోడ్‌షోకు 15 వేల మందిని తరలిస్తున్నట్లు టీడీపీ ప్రచారం చేసినప్పటికీ చంద్రబాబు బంగ్లా సెంటర్ వద్దకు వచ్చేసరికి పెద్దగా జనాలు లేరు. దీంతో ఆయన తన వాహనంలో వేగంగా ప్రజాగళం సభ జరిగే బస్టాండ్ కూడలికి చేరుకున్నారు. జనాలు ఎక్కువగా లేకపోవడంతో చంద్రబాబు నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

వెనుదిరిగిన జనాలు

స్థానిక నేతలు మద్యం, డబ్బులు ఇచ్చి తరలించిన జనాల్లో అధికశాతం మంది చంద్రబాబు ప్రసంగం ప్రారంభించే సమయానికి వెళ్లిపోయారు. రాత్రి 7.45 గంటలకు చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసం ప్రారంభించగానే చాలామంది ప్రజలు సభాస్థలి నుంచి ఇళ్లకు బయలుదేదారు. ఆయన ప్రసంగం 8.30 గంటల వరకు సాగింది. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, ఇంతవరకు ఓపికపట్టి తన ప్రసంగం విన్నందుకు ధన్యవాదాలు అంటూ ఉన్న కొద్దిమంది జనాలనుద్దేశించి మాట్లాడి ప్రసంగం ముగించారు.

చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు

చంద్రబాబు మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన కుటుంబాన్ని విమర్శించడానికే కేటాయించారు. ఈ నేపథ్యంలో సభలో ఉన్న పలువురు వ్యక్తులు జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడాన్ని సహించలేక చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులు వారిని బలవంతంగా అక్కడి నుంచి పంపేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోయినప్పటికీ మరలా అవే హామీలను గొప్పగా అమలు చేస్తామంటూ చెప్పడంపై ప్రజలు పెదవి విరిచారు. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించగా.. ఆయన మరణానంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో తట్టెడు మట్టి వేయకపోగా మళ్లీ తాను అధికారంలోకొస్తే పూర్తి చేస్తానని చెప్పడంతో జనాలు నవ్వుకున్నారు. సోమశిల హైలెవెల్ కెనాల్ ఉత్తరకాలువ విస్తరణ పనులు బాబు ఐదేళ్ల పాలనలో అటకెక్కగా ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించింది. అయినా అవే పనులను తాను అధికారంలోకొస్తే పూర్తి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించుకున్నారు. 2014 ఎన్నికల సమయంలో వింజమూరుకు సమ్మర్ స్టోరేజి ట్యాంకును నిర్మించి సోమశిల నుంచి నీరు తరలిస్తానని చెప్పిన చంద్రబాబు కేవలం శిలాఫలకం మాత్రమే వేసి వదిలేశారు. ఇప్పుడు మళ్లీ తాను అధికారంలోకొస్తే సమ్మర్ స్టోరేజీ ట్యాంకు మంజూరు చేస్తానని చెప్పడంపై ప్రజలు పెదవి విరిచారు.

బొల్లినేని డుమ్మా

టీడీపీ ఉదయగిరి సీటు కాకర్ల సురేష్‌కు ఇవ్వడంతో అలకబూనిన బొల్లినేని రామారావు వింజమూరు ప్రజాగళం సభకు డుమ్మా కొట్టారు. కలిగిరిలో ముఖస్తుతి కోసం చంద్రబాబును కలిసిన బొల్లినేని.. వింజమూరు సభకు రాకపోవడంతో బొల్లినేని అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తమ నేత రాకపోవడంతో సమావేశానికి వచ్చిన బొల్లినేని అభిమానులు సభ ప్రారంభం కాగానే చాలామంది వెనుదిరిగారు. దీంతో ఉదయగిరి నియోజకవర్గంలో బొల్లినేని, కాకర్ల సురేష్ మధ్య ఉన్న విభేదాలు చంద్రబాబు సాక్షిగా బట్టబయలయ్యాయి. ఈ పరిణామం టీడీపీ కేడర్‌ను అయోమయంలోకి నెట్టేసింది. కాగా సభకు జనాన్ని తరలించేందుకు కాకర్ల సురేష్ ఒక్కో వ్యక్తికి రూ.300 నగదు, మద్యం బాటిల్‌తోపాటు బిర్యానీ ప్యాకెట్లు, వాహన సౌకర్యం కల్పించారు. వింజమూరు సభతో ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ జోష్ పెంచాలని అధిక మొత్తంలో ఖర్చు చేసినప్పటికీ ఆశించిన విధంగా సక్సెస్ కాకపోవడంతో టీడీపీ నేతలతోపాటు పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురయ్యాయి.



చంద్రబాబు మాట్లాడుతుండగా వెళ్లిపోతున్న జనాలు

నేడు ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఉదయగిరి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు నియమించిన ఎన్నికల సిబ్బందికి శనివారం పట్టణంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో శిక్షణ కార్యక్రమం జరుగుతుందని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు శుక్రవారం తెలిపారు. ఈ శిక్షణకు ఎన్నికల విధులకు నియమించిన పీఓ, ఏపీఓలు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.




ఫత్తేఖాన్‌పేటలో శిలువ మోస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, శిలువ ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు



కపాడిపాళెంలో శిలువ మోస్తున్న వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్



చింతారెడ్డిపాళెంలో శిలువ మోస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

జిల్లాలోని క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మానవాళి పాపాలకు ఏసుక్రీస్తు శిలువపై ప్రాణత్యాగం చేయడాన్ని స్మరించుకుంటూ చర్చిలు, క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువపై పలికిన సప్త వాక్కులను మతపెద్దలు వివరించారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఫత్తేఖాన్‌పేటలోని పునీత అంటోనీ చర్చిలో, వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్‌అహ్మద్ కపాడిపా శెంలోని సెయింట్ జోసెఫ్ ఆర్సీఎం చర్చిలో, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, విజయకుమార్‌రెడ్డి దంపతులు చింతారెడ్డి పాళెంలోని ఆర్సీఎం చర్చి లో నిర్వహించిన ప్రత్యేక పార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం శిలువను మోసారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

ఉదయగిరి: మండలంలోని సున్నంవారిచింతల సమీపంలోని పిల్లాపేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఇత్తడి నారాయణ శుక్రవారం పట్టుకున్నారు. ఉదయగిరికి ఇసుక తరలిస్తుండగా జలవనరుల శాఖ డీఈ కార్యాలయం సమీపంలో పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండడంతో ట్రాక్టర్‌ను సెబ్ అధికారులకు అప్పగించారు. ట్రాక్టర్‌కు రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఉదయగిరి సెబ్ సీఐ ఎన్‌వీ రమణమ్మ తెలిపారు.

30 మద్యం బాటిళ్ల స్వాధీనం

నెల్లూరు(క్రైమ్): మద్యం అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని బాలాజీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాలాజీనగర్ పోలీసులు ఎన్టీఆర్‌నగర్, ఎస్వీజీఎస్ కళాశాల మైదానం, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీలను శుక్రవారం చేపట్టారు. రాయపుపాళేనికి చెందిన ఎం రవితేజ పన్నెండు క్వార్టర్ల మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వీరానాయక్ తెలిపారు.

ఇందుకూరుపేట: మండలంలోని కొమరిక గ్రామానికి చెందిన గూటం ఆశీర్వాదం అక్రమంగా మద్యం బాటిళ్లను కలిగి ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. అతని వద్ద నుంచి 18 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్సై వై శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సతీష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	142
లేయర్ (లైవ్)	73
బ్రాయిలర్ చికెన్	250
బ్రాయిలర్ స్కిన్‌లెస్	278
లేయర్ చికెన్	125

పొదలకూరు నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి	రూ.75
సన్నవి	రూ.65
పండ్లు	రూ.25



సంక్షేమ పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. బోగోలు మండలం ఏనుగుల బావి పంచాయతీ పరిధిలోని కోళ్లదిన్నె నుంచి ఎన్నికల ప్రచారాన్ని రెండో రోజు శుక్రవారం ఆయన ప్రారంభించారు. భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులతో కలిసి ఏనుగులబావి, ముంగమూరు, కడనూతల, కోవూరుపల్లి, వీఎన్నార్‌పేట పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ రుణాలు, రైతుభరోసా, మత్స్యకార భరోసా, తదితర సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా కల్పించి పేదలు తలెత్తుకుని బతికే పరిస్థితి కల్పించిందని వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకే పాలనను తీసుకురావడంతో పాటు సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకతకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. అందుకే ప్రతిఒక్కరూ మళ్లీ వైఎస్ జగనే ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి కావలి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎమ్మెల్యేను కలుసుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని చెల్లాయపాళెం పల్లిపాళేనికి చెందిన టీడీపీ, జనసేన మద్దతుదారులు సుమారు 100 మంది శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కనిసిరి వెంకయ్య, తమ్మిరెడ్డి రత్నం ఆధ్వర్యంలో నెల్లూరు సాగర్, నెల్లూరు మధు, కదురు పెంచలయ్య, కదురు నవీన్, మేనాటి శివకుమార్, మేనాటి గిరీష్ అనుచరులు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి నెల్లూరులోని తన గృహంలో ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

జగనన్న పాలన వైపే ప్రజల మొగ్గు

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే మేకపాటి

మర్రిపాడు: అభివృద్ధి, సంక్షేమ పాలనతో జగనన్న ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, రానున్న ఎన్నికల్లో ఆయన పాలన వైపే ప్రజలు మొగ్గుచూపనున్నారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందవరంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలు పాలన సాగించాయన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల పాలనలోని వ్యత్యాసాన్ని ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని గుర్తుచేశారు. జగనన్న అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన అందించేలా చర్యలు చేపట్టారన్నారు. వైద్యరంగాన్ని ప్రక్షాళన చేసి ప్రభుత్వాస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచారని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు ద్వారా గ్రామీణులకు ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని వివరించారు. నందవరంలో రూ.11.20 కోట్లతో సంక్షేమాభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలతో మౌలిక వసతులు కల్పించామని వివరించారు. చంద్రబాబునాయుడు ఒక్కడే జగనన్నను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకుని మోసపూరిత వాగ్దానాలతో మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబును నమ్మి మోసపోకుండా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు అంబటి కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మందా రామచంద్రారెడ్డి, రామ్మోహన్, కృష్ణారెడ్డి, నూనె ప్రసాద్‌యాదవ్, ప్రసాద్, చిన్నమాచనూరు సర్పంచ్ కటారి నరసింహులు, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ గెలుపునకు నాంది

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి



అయ్యపురెడ్డిపాళెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి: ప్రభుత్వ సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు నాందిగా నిలుస్తాయని ఆ పార్టీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకొండూరు పంచాయతీ పరిధిలోని పెద్దకొండూరు, అయ్యపురెడ్డిపాళెం, పెద్దపాడు గ్రామాల్లో విజయ సంకల్పయాత్రను శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల,మత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడేది వైఎస్సార్ కుటుంబమేనన్న విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ప్రజల్లో ఆదరణ కరువైందనడానికి టీడీపీ బహిరంగ సభలు జనాలు లేక వెలవెలపోవడమే నిదర్శనమన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకటసత్యనారాయణ, ఎంపీటీసీ ఇండ్ల చెంచమ్మ, స్థానిక నాయకులు రావూరి మాలకొండారెడ్డి, పించాల సంజీవరెడ్డి, రాగిపిండి చినమాలకొండారెడ్డి, జాగీరి గిరిబాబు, జంగా సురేష్‌రెడ్డి, వెంకటనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటరమణ

కావలి: మండలంలోని పెదరాముడిపాళెంలో కలకలం సృష్టించిన కాటంగారి చినగోపాల్ హత్య కేసులో నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి హత్యకు వినియోగించిన నైలాన్ తాడు, డీజిల్ క్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కావలి డీఎస్పీ వెంకటరమణ తన కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. పెదరాముడిపాళేనికి చెందిన మృతుడు కాటంగారి చినగోపాల్, అదే గ్రామానికి చెందిన బుచ్చింగారి ఎజ్రా స్నేహితులు. ఈ నెల 19న ఇద్దరూ కలిసి ఎజ్రా ఇంట్లో మద్యం తాగారు. మద్యం మత్తులో ఎజ్రాతో చినగోపాల్ అసహజ పద్ధతిలో లైంగికదాడికి యత్నించాడు. ఈ విషయం బయటకు తెలిస్తే పరువుపోతుందని భయపడ్డ ఎజ్రా వెంటనే గోపాల్‌కు మరింత మద్యం తాగించాడు. మత్తులో ఉండగా నైలాన్ తాడుతో కాళ్లు, చేతులు కట్టేసి మరో తాడును గొంతుకు బిగించి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని తన ఇంటి వెనుకభాగంలో పడేసి డీజిల్ పోసి తగులబెట్టాడు. ఆ సమయంలో అలికిడి కావడంతో ఎజ్రా ఇంటికి కొంతదూరంలో వేరే ఇంట్లో నిద్రిస్తున్న అతని తల్లి మంగమ్మ లేచి అక్కడికి చేరుకుంది. కొడుకు ద్వారా జరిగిన విషయం తెలుసుకుని శవాన్ని మాయం చేసేందుకు సాయం చేసింది. ఇంటికి దక్షిణం వైపునున్న ఖాళీ స్థలంలో గుంతతీసి సగం కాలిన శవాన్ని అందులో పూడ్చిపెట్టారు. వాసన రాకుండా పైన బ్లీచింగ్ చల్లారు. గోపాల్ ఇంటికి రాకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులు ఈ నెల 26వ తేదీ ఎజ్రా ఇంటి పరిసరాల్లో గాలించారు. దీంతో భయపడిన ఎజ్రా, అతని తల్లి మంగమ్మ ఇంటి నుంచి పారిపోయారు. ఆ తరువాత వీఆర్వో సాయంతో పోలీసుల వద్ద లొంగిపోయారని డీఎస్పీ వివరించారు.

సాక్షి బిజినెస్
శనివారం
30-3-2024

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు (గురువారం ముగింపు)	
సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
655	203
73,651	22,327

విదేశీ సూచీలు (శుక్రవారం రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	16,379	▽	20
డోజోన్స్	39,807	▲	47
ఎఫ్‌టీఎస్ఈ 100	7,953	▲	21
డాక్స్	18,492	▲	15
షాంఘై	3,041	▲	30
నికాయ్	40,369	▲	201

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	82.95	93.97
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	104.23	106.78
€	యూరో	ఎస్‌బీఐ	89.30	91.68
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	55.64	55.75
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	53.64	55.56
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	59.64	64.35
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.30	22.88
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.78	23.57
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.42	12.49



దేశంలో ఆధ్యాత్మిక టూరిజం జోష్

రిటైల్ బ్రాండ్స్ ప్రత్యేక దృష్టి ● లిస్టులో తిరుపతి, అయోధ్య, వారణాసి

న్యూఢిల్లీ: ఆధ్యాత్మిక పర్యాటకంపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో బడా రిటైల్ బ్రాండ్లు ఆధ్యాత్మిక కేంద్రాలపై మరింతగా దృష్టి పెడుతున్నాయి. భక్తుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అందించే దిశగా తిరుపతి, అయోధ్య, వారణాసి, అమృత్‌సర్, పూరి, అజ్మీర్ వంటి నగరాల్లో గణనీయంగా విస్తరిస్తున్నాయి. 14 కీలక నగరాల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక టూరిజంతో వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకునేందుకు రిటైల్ చెయిన్స్ అనుసరిస్తున్న వ్యూహాలపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సీబీఆర్ఈ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. మదురై, గురువాయూర్, ద్వారకా, మథురా తదితర నగరాల్లో కూడా రిటైల్ బూమ్ కనిపిస్తున్నట్లు రిపోర్టు పేర్కొంది. పేరొందిన మాల్స్‌తో పాటు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కూడా టూరిస్టులను ఆకర్షించేలా తమ బ్రాండ్లను ప్రదర్శించడంపై రిటైల్ సంస్థలు దృష్టి పెడుతున్నాయి. అయోధ్యలో మాన్యవర్, రిలయన్స్ ట్రెండ్స్, రేమండ్స్, మార్కెట్99, ప్యాంటలూన్స్, డామినోస్, పిజ్జా హట్, రిలయన్స్ స్మార్ట్ మొదలైనవి తమ రిటైల్ స్టోర్స్ ప్రారంభించినట్లు నివేదిక వివరించింది. వారణాసిలో జుడియో, షాపర్స్ స్టాప్, బర్గర్ కింగ్ తదితర సంస్థలు కూడా కార్యకలాపాలు విస్తరించినట్లు పేర్కొంది. టూరిజంను ప్రోత్సహించేందుకు, కనెక్టివిటీని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతం లభిస్తున్నట్లు సీబీఆర్ఈ చైర్మన్ అన్షుమన్ మ్యాగజైన్ తెలిపారు. ఫ్యాషన్, ఫుడ్ అండ్ బెవరేజెస్, హైపర్‌మార్కెట్లు మొదలైన సంస్థలన్నీ కూడా భక్తుల అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తులను అందిస్తూ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు వివరించారు. ఆధ్యాత్మిక టూరిజం ట్రెండ్‌తో ఆయా ప్రాంతాల్లో ఆతిథ్య, రిటైల్ రంగాలకు కలిసి వస్తోందని సీబీఆర్ఈ ఇండియా ఎండీ రామ్ చంద్నానీ తెలిపారు.

ఎఫ్‌పీఐల భారీ పెట్టుబడులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 3.4 లక్షల కోట్లు ఇన్వెస్ట్‌మెంట్



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా సవాళ్లతో కూడుకున్న పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉన్న నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) మళ్లీ ఇటువైపు చూస్తున్నారు. డిపాజిటరీల డేటా ప్రకారం 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఈక్విటీల్లో ఏకంగా రూ. 2 లక్షల కోట్ల పైగా ఇన్వెస్ట్ చేశారు. డెట్ మార్కెట్లో రూ. 1.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టారు. మొత్తం మీద భారత క్యాపిటల్ మార్కెట్లో రూ. 3.4 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈక్విటీల నుంచి ఎఫ్‌పీఐలు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. 2020–21లో ఏకంగా రూ. 2.74 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసిన ఎఫ్‌పీఐలు ఆ మరుసటి సంవత్సరం రూ. 1.4 లక్షల కోట్లు, ఆ తర్వాత 2022–23లో రూ. 37,632 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో 2023–24లో భారీగా ఇన్వెస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

సానుకూలంగా కొత్త ఏడాది..

కొత్త ఆర్థిక సంవత్సరంపై కూడా అంచనాలు కాస్త సానుకూలంగానే ఉన్నాయని భారత్‌లో మజార్స్ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ భరత్ ధావన్ తెలిపారు. పురోగామి పాలసీ సంస్కరణలు, ఆర్థిక స్థిరత్వం, ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గాల కారణంగా దేశంలోని ఎఫ్‌పీఐల ప్రవాహం స్థిరంగా కొనసాగవచ్చని పేర్కొన్నారు. అయితే, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అంశాల కారణంగా మధ్యమధ్యలో ఒడిదుడుకులు ఉండవచ్చన్నారు.

చిన్న షేర్ల పెద్ద ర్యాలీ

60 శాతానికి మించి రాబడులు ● 2023–24లో రిటైల్ ఇన్వెస్టర్ల హవా

న్యూఢిల్లీ: దలాల్ స్ట్రీట్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023 –24)లో రిటైల్ ఇన్వెస్టర్ల హవా కొనసాగింది. దేశంలో దృఢమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, ఆకర్షణీయమైన కార్పొరేట్ త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు చిన్న, మధ్య స్థాయి షేర్లను కొనేందుకు అధిక ఆసక్తి చూపారు. 2023–24లో బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 62%, స్మాల్ క్యాప్ సూచీ 60% రాణించాయి. ఇదే కాలంలో బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 25% పెరిగింది.

''ఆదాయాలు గణనీయంగా పెరగడం, అధిక వృద్ధి అవకాశాలతో రిటైల్ ఇన్వెస్టర్లు చిన్న, మధ్య తరహా షేర్లను కొనుగోలుకు ఆసక్తి చూపారు. లార్జ్ క్యాప్ షేర్ల పట్ల విముఖత చూపారు. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో నికర పెట్టుబడులు పెరగడం ఇందుకు నిదర్శనం. ఆర్థిక విస్తరణ సమయంలో చిన్న, మధ్య తరహా షేర్ల వృద్ధి వేగంగా ఉంటుందనే సంప్రదాయ సూత్రాన్ని వారు విశ్వసించారు. అంతేకాకుండా స్మాల్, మిడ్ సైజ్ కంపెనీల అద్భుతమైన త్రైమాసిక ఫలితాలు వారిని కొనుగోళ్ల వైపు ఆకర్షితం చేశాయి'' అని హెడ్జ్ ఫండ్ హెడోనోవా సీఐఓ సుమన్ బెనర్జీ తెలిపారు.

● 2023–24లో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫిబ్రవరి 8న 40,282 వద్ద జీవితకాల గరిష్టాన్ని నమోదు చేసింది. గతేడాది మార్చి 31న 23,881 వద్ద ఏడాది కనిష్టానికి తాకింది.

● ఇదే కాలంలో బీఎస్ఈ స్మాల్ క్యాప్ సూచీ ఫిబ్రవరి 7న 46,821 వద్ద ఆల్‌టైం హైని నమోదు చేయగా, గతేడాది మార్చి 31న 26,692 వద్ద 52 వారాల కనిష్టాన్ని తాకింది.



● సెన్సెక్స్‌తో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చిన్న, మధ్య స్థాయి షేర్ల అత్యుత్తమ ప్రదర్శన భారత ఈక్విటీ మార్కెట్ క్రియాశీలక స్వభావాన్ని, ఇన్వెస్టర్ల అపార వృద్ధి అవకాశాలను ప్రతిబింబిస్తుందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ ఎండీ సునీల్ న్యాతీ తెలిపారు.

● వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ చిన్న, మధ్య తరహా షేర్ల ర్యాలీ కొనసాగుతుందని న్యాతీ అభిప్రాయపడ్డారు. "సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వమే తిరిగి అధికారాన్ని దక్కించుకోవచ్చనే అంచనాలతో వ్యాపార అనుకూల వాతావరణం పెంపొంది స్థిరమైన వృద్ధి కొనసాగొచ్చు. దీనికి తోడు భారత వృద్ధి బలమైన అవుట్‌లుక్ అంచనాలు ఈ రంగాల షేర్లకు డిమాండ్‌ను పెంచుతాయి" న్యాతీ తెలిపారు. అయితే కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల పెంపు, అంతర్జాతీయ అనిశ్చితులు, లాభాల స్వీకరణ వంటి అంశాలు స్వల్పకాలిక ఒడిదుడుకులకు దారితీయొచ్చన్నారు.

ఐపీవో బాటలో ఆఫ్కన్స్ ఇన్‌ఫ్రా

ఆఫ్కన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. సెబీకి ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఈ షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ కంపెనీ ఐపీవోతో రూ. 7,000 కోట్లు సమకూర్చుకోనుంది.

రూ. వెయ్యి కోట్లకు జిరోధా ఫండ్ విలువ

జిరోధా, స్మాల్‌కేస్ జేవీ జిరోధా ఫండ్ హౌస్ నిర్వహణలోని ఆస్తుల విలువ కేవలం 40 రోజుల్లో రూ. 500 కోట్ల మేర ఎగిసింది. దీంతో సంస్థ ఏయూఎం రూ. 1,000 కోట్ల మార్కును దాటింది.

300 నగరాల్లో కియా కేంద్రాలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: కియా ఇండియా విక్రయ, సర్వీస్ కేంద్రాలను విస్తరిస్తోంది. కియా 2.0 వ్యూహంలో భాగంగా డిసెంబర్‌కల్లా 300 నగరాలు, పట్టణాల్లో అడుగు పెట్టడం ద్వారా టచ్ పాయింట్స్ సంఖ్యను 700లకు చేరుస్తామని ప్రకటించింది. ప్రస్తుతం 236 నగరాలు, పట్టణాల్లో కంపెనీకి 522 సేల్స్, సర్వీస్ సెంటర్స్ ఉన్నాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

30-3-2024 ఫామ్ ధర...	
విశాఖ	415–00
చిత్తూరు	458–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	400–00
విజయవాడ	400–00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	375–00
వరంగల్	377–00
రిటైల్ ధర	4.35

ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో వాటా విక్రయం

బ్యాంక్ నుంచి వార్‌బర్గ్ పింకస్ ఔట్

న్యూఢిల్లీ: పీఈ దిగ్గజం వార్‌బర్గ్ పింకస్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ నుంచి పూర్తిగా వైదొలగింది. తాజాగా బ్యాంకులోగల మొత్తం 2.25 శాతం వాటాను విక్రయించింది. ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా షేరుకి రూ. 75.24 సగటు ధరలో 15.88 కోట్ల బ్యాంకు షేర్లను అమ్మివేసింది. వీటి విలువ రూ. 1,195 కోట్లుకాగా.. క్లోవర్‌డెల్ ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా 2023 డిసెంబర్‌కల్లా ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో 2.25 శాతం వాటాను కలిగి ఉంది. అయితే కొనుగోలుదారుల వివరాలు వెల్లడికాలేదు. గతేడాది సెప్టెంబర్‌లోనూ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో 4.2% వాటాను వార్‌బర్గ్ పింకస్ రూ. 2,480 కోట్లకు విక్రయించిన విషయం విదితమే. కాగా.. గురువారం బీఎస్ఈలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేరు 3.1% క్షీణించి రూ. 75.4 వద్ద ముగిసింది.

హైరింగ్ ప్రణాళికల్లో స్టోరబుల్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సెల్ఫ్–స్టోరేజ్ టెక్నాలజీ సొల్యూషన్స్ అందించే అమెరికన్ సంస్థ స్టోరబుల్ భారత్‌లో తమ కార్యకలాపాలు విస్తరిస్తోంది. హైదరాబాద్‌లో 15వేల చ.అ. విస్తీర్ణంలో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. గతేడాదే హైదరాబాద్‌లో తమ ఏషియా జీసీసీని స్టోరబుల్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఇక్కడ 60 మంది ఉద్యోగులు ఉండగా, ఈ ఏడాది ఆఖరు నాటికి ఈ సంఖ్యను 120కి పెంచుకోనున్నట్లు సంస్థ ప్రెసిడెంట్ చార్లీ మారియట్ తెలిపారు. ఇంజనీరింగ్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ విభాగాల్లో నియామకాలు చేపట్టనున్నట్లు వివరించారు.

సినిమా

డిసెంబరులో ఆరంభం



● ప్రభాస్

ఈ ఏడాది డిసెంబరులో పోలీసాఫీసర్‌గా ప్రభాస్ చార్జ్ తీసుకోనున్నారని తెలిసింది. హీరో ప్రభాస్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో 'స్పిరిట్' అనే చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో సిన్సియర్ పోలీసాఫీసర్ పాత్రలో నటించనున్నారు ప్రభాస్. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. కాగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ ఏడాది డిసెంబరులో ఆరంభించేలా ప్లాన్ రెడీ చేస్తున్నారట సందీప్ రెడ్డి వంగా. ఇక ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం రష్మికా మందన్నా, కీర్తీ సురేష్, మృణాల్ ఠాకూర్ వంటి వార్ల పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించనున్నారు. భూషణ్ కుమార్ నిర్మించనున్న ఈ సినిమా వచ్చే ఏడాది చివర్లో లేదా 2026 ప్రారంభంలో రిలీజ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది.

టీజర్ రెడీ

'పుష్ప : ది రూల్' సినిమా టీజర్‌కు రంగం సిద్ధమౌతున్నట్లుగా తెలుస్తోంది. హీరో అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 8న 'పుష్ప: ది రూల్' సినిమా టీజర్‌ను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా తెలిసింది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఫాహద్ ఫాజిల్, అనసూయ, సునీల్, జగపతిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్త. 'పుష్ప: ది రూల్' సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న విడుదల కానుంది. ఇక 'పుష్ప' సినిమా ఫ్రాంచైజీలోని తొలి భాగం 'పుష్ప: ది రైజ్' సినిమా సక్సెస్ కావడంతో మలి భాగం 'పుష్ప: ది రూల్'పై భారీ అంచనాలు ఉన్నాయి. మరోవైపు దర్శకుడు త్రివిక్రమ్, మరో దర్శకుడు సందీప్ రెడ్డి వంగాలతో అల్లు అర్జున్ సినిమాలు కమిటైన సంగతి తెలిసిందే. ఈ చిత్రాల అప్‌డేట్స్ కూడా అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 8న వచ్చే అవకాశం ఉంది. ఇంకా అల్లు అర్జున్–దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లోని కొత్త సినిమా ప్రకటన కూడా రావొచ్చనే ప్రచారం జరుగుతోంది.



● అల్లు అర్జున్

ఆలియాకు విలన్‌గా...?



● బాబీ డియోల్

ఆలియా భట్, షార్వరి లీడ్ రోల్స్‌లో ఓ స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమా తెరకెక్కనుందనే టాక్ బాలీవుడ్‌లో వినిపిస్తున్న సంగతి తెలిసిందే. యశ్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న ఈ సినిమాలో బాబీ డియోల్ విలన్‌గా నటించనున్నారని బాలీవుడ్ సమాచారం. ఈ ఏడాది చివర్లోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుందట. శివ్ రావైల్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ, ఆదిత్యా చోప్రా ఈ సినిమాను నిర్మించనున్నారు. గతంలో 'రాజీ' సినిమాలో స్పై పాత్రలో నటించిన ఆలియా భట్ మళ్లీ ఈ సినిమాలో ఆ తరహా పాత్రను ఓకే చేయడం విశేషం. ఇక 'యానిమల్'లో విలన్ రోల్‌లో బాబీ డియోల్ విజృంభించిన విషయం తెలిసిందే. మరి.. యశ్ రాజ్ ఫిలింస్ తాజా చిత్రంలో విలన్‌గా సై అంటే... మరోసారి బాబీ నెగటివ్ పెర్ఫార్మెన్స్‌ని చూసే వీలు దక్కుతుంది.



● బనితా సంధు

ఇటు మెకానిక్ రాకీ.. అటు లైలా!



● మెకానిక్ రాకీలో విశ్వక్ సేన్

బర్త్ డే (మార్చి 29) రోజున హీరో విశ్వక్ సేన్ డబుల్ ధమాకా అందుకున్నారు. విశ్వక్ సేన్ హీరోగా నటించనున్న రెండు కొత్త సినిమాల వివరాలను అధికారికంగా ప్రకటించారు మేకర్స్. విశ్వక్ టైటిల్ రోల్‌లో నటించనున్న చిత్రం 'మెకానిక్ రాకీ'. మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించనున్న ఈ సినిమాలో నరేశ్, 'వైవా' హర్ష, హర్షవర్ధన్ కీలక పాత్రల్లో నటిస్తారు. రవితేజ ముళ్లపూడిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ లుక్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకు జేక్స్ బిజోయ్ స్వరకర్త. అలాగే విశ్వక్ సేన్ హీరోగా నటించనున్న మరో సినిమా 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మించనున్నారు. ఈ సినిమాలో సెకండాఫ్‌లో లైలా అనే అమ్మాయిగా విశ్వక్ కనిపిస్తారని తెలిసింది. ఈ సినిమాకు తనిష్క్ బాగ్చి మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమాలే కాకుండా విశ్వక్‌సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే సినిమా చేస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం మే 17న విడుదల కానుంది.

అందరూ కనెక్ట్ అవుతారు




● రుహానీ శర్మ

సుహాస్, కార్తీక్ రత్నం, రుహానీ శర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'శ్రీరంగనీతులు'. ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వంలో వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మించిన ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న పంపిణీదారుడు, నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకు ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని శుక్రవారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్ర యూనిట్ పేర్కొంది.

ఆస్కార్ విజేత లూయిస్ గోసెట్ కన్నుమూత

హాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. అమెరికన్ ప్రముఖ నటుడు, ఆస్కార్ అవార్డు విజేత లూయిస్ గోసెట్ జూనియర్ (87) కాలిఫోర్నియాలో కన్నుమూశారు. లూయిస్ మరణాన్ని ఆయన కుటుంబ సభ్యులు ధృవీకరించినట్లుగా హాలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. ఇక 1936లో లూయిస్ గోసెట్ సీనియర్, హెలెన్ రెబక్కా దంపతులకు మే 27న న్యూయార్క్‌లో జన్మించారు లూయిస్ గోసెట్ జూనియర్. చిన్నతనంలోనే లూయిస్‌కు నటన పట్ల ఆసక్తి ఉండేది. అలా 17ఏళ్ల వయసులోనే రంగస్థల నటుడిగా మారాడు లూయిస్. ఆ తర్వాత సినిమాల్లోకి వచ్చారు. 'ఎ రైసిన్ ఇన్ ది సన్, ది బ్లాక్స్, ది పనిషర్, స్కిన్‌గేమ్' వంటి సినిమాల్లో నటించారు. 'ది బుక్ ఆఫ్ నీగ్రోస్' వంటి టెలివిజన్ సిరీస్‌లలో కూడా నటించారు లూయిస్. ఇక 1982లో వచ్చిన 'యాన్ ఆఫీసర్ అండ్ ఏ జెంటిల్‌మేన్' సినిమాలోని నటనకుగాను 55వ ఆస్కార్ అవార్డ్స్‌లో లూయిస్ ఉత్తమ సహాయ నటుడు విభాగంలో అవార్డు అందుకున్నారు. కాగా ఈ విభాగంలో ఆస్కార్ అవార్డు అందుకున్న తొలి నల్లజాతి నటుడు లూయిస్‌నే అని హాలీవుడ్ సమాచారం. అలాగే ఇదే సినిమాకు ఉత్తమ సహాయ నటుడు విభాగంలో గోల్డెన్ గ్లోబ్ అవార్డు కూడా దక్కించుకున్నారు. 1977లో వచ్చిన మినీ సిరీస్ 'రూట్స్'లోని నటన లూయిస్‌కి మంచి పేరు తెచ్చిపెట్టడంతో పాటు ఎమ్మీ అవార్డు కూడా అందుకునేలా చేసింది.



స్పైతో బనితా ఎంట్రీ

'అక్టోబర్, సర్దార్ ఉదమ్' వంటి హిందీ చిత్రాలతో, తమిళ చిత్రం 'ఆదిత్య వర్మ'తో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు బనితా సంధు. ఈ బ్యూటీ 'జీ 2' (గూఢచారి 2) చిత్రంతో పాన్ ఇండియా ప్రేక్షకులకు పరిచయం కానున్నారు. అడివి శేష్ హీరోగా రూపొందిన సూపర్ హిట్ ఫిల్మ్ (2018) 'గూఢచారి'కి సీక్వెల్‌గా పాన్ ఇండియా స్థాయిలో 'జీ 2' తెరకెక్కుతోంది. గూఢచారిగా హీరో అడివి శేష్ నటిస్తున్నారు. ఈ స్పై సరసన బనితా సంధు హీరోయిన్‌గా నటిస్తున్నారు. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ గుజరాత్‌లోని భుజ్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో బనితా జాయిన్ అయిన విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ''శేష్, బనితాలపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాం. తెరపై ఇద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా ఉంటుంది. హై ఆక్టేన్ యాక్షన్ మూవీగా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ సినిమాని రూపొందిస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ''ఈ చిత్రంలో నటించడం క్రియేటివ్‌గా నాకు చాలా హ్యాపీగా ఉంది. ఇప్పటివరకూ చేయని పాత్రను ఈ చిత్రంలో చేస్తున్నాను'' అని బనితా సంధు అన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ కీలక పాత్ర చేస్తున్నారు.

వేసవిలో వస్తున్నా డియర్



● జీవీ ప్రకాశ్, ఐశ్వర్య

ఒక కుటుంబంలో ఓ సమస్య వస్తుంది? ఆ సమస్యను ఆ కుటుంబం ఎలా పరిష్కరించింది? వివాహ బంధం సుదీర్ఘంగా సాగడానికి ఏం అవసరం? వంటి అంశాలతో రూపొందిన చిత్రం 'డియర్'. జీవీ ప్రకాశ్‌కుమార్, ఐశ్వర్యా రాజేశ్ జంటగా ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ఇది. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా ఒక్క రోజు గ్యాప్‌లో విడుదల కానుంది. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానున్నాయి. తెలుగు వెర్షన్ ఆంధ్ర హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్, తెలంగాణ రైట్స్ ఏషియన్ సినిమాస్ దక్కించుకున్నాయి. ''చక్కని కామెడీ ఫ్యామిలీ డ్రామాగా 'డియర్'ని వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, పృథ్వీరాజ్ నిర్మించారు. తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయనున్నాం. తమిళంలో పాటలు పాపులర్ అయ్యాయి. త్వరలోనే తెలుగు పాటలను విడుదల చేయనున్నాం'' అని తెలుగు హక్కులు సొంతం చేసుకున్న సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

కథ రెడీ అవుతోంది!



టామ్ క్రూజ్

హాలీవుడ్ ఫిల్మ్ 'టాప్‌గన్' ఫ్రాంచైజీ నుంచి మూడో భాగం 'టాప్‌గన్ 3' సెట్స్ పైకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదటి రెండు భాగాలు 'టాప్‌గన్', 'టాప్‌గన్: మావెరిక్' లో హీరోగా నటించిన టామ్ క్రూజ్‌యే 'టాప్ గన్ 3'లోనూ హీరోగా నటించనున్నారని తెలుస్తోంది. ''టాప్‌గన్ 3' బేసిక్ కథ సిద్ధంగా ఉంది. టామ్ క్రూజ్‌కు స్టోరీలైన్ చెప్పాం. ఆయన నచ్చిందని చెప్పారు. కథకు మెరుగులు దిద్దే పనిలో ఉన్నాం'' అని 'టాప్‌గన్' ఫ్రాంచైజీ నిర్మాతల్లో ఒకరైన జెర్రీ బ్రూమ్ హైమర్ పేర్కొన్నారు.